షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 9 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 18 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 9 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 18 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# విశాఖకు మహర్దశ

- సూపర్ న్యూస్ అంటే ఇది కదా..
- తెలిస్తే ఎగిరి గంతేస్తారు
- విశాఖ జిల్లాలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏర్పాట్లు
- పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు ఈ నెల 29న ప్రధానితో శంకుస్థాపనకు సన్నాహాలు
- రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన.?
- వచ్చే ఐదేళ్లలో విశాఖను శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు



**అమరావతి**

విశాఖ జిల్లాలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు ఈ నెల 29న ప్రధానితో శంకుస్థాపనకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. రూ. 85 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ఉపాధి లభించే ఈ ప్రాజెక్టుతో విశాఖ పారిశ్రామిక ప్రతిష్ట మరింత పెరగనుంది. విశాఖను గ్రోత్ హబ్‌గా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు కార్యాచరణను ప్రారంభించి, ముందుకు వెళ్తోంది. అదే రోజు రైల్వే జోన్‌కూ ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీలో పబ్లిక్ మీటింగ్‌కు ఏర్పాట్లను ప్రారంభించనుంది రాష్ట్ర ప్రభుత్వం. విశాఖను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా భావించి గ్రోత్ హబ్ సెంటర్‌గా ప్రకటించింది కేంద్రం. కేవలం ప్రకటనకు మాత్రమే పరిమితం అవ్వకుండా వచ్చే ఐదేళ్లలో విశాఖను శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలు చేపట్టాలని నిర్ణయించింది నీతి అయోగ్. అందులో భాగంగానే ఒక భారీ ప్రాజెక్ట్‌కు రూపకల్పన జరిగింది. దాని ప్రతిబింబమే అచ్యుతాపురం మండలం పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. గత ప్రభుత్వ హయంలోనే దీన్ని ఏర్పాటు చేయాలని భావించినా పలు కారణాలతో కార్యరూపంలోకి తేలేకపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కేందుకు సిద్ధమవుతోంది. రూ. 85 వేల కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు ఈ నెల 29న ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి - మిగతా 3లో



## ధాన్యం విక్రయించేందుకు వాట్సాప్ సేవలు

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలోనే తమ ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్‌ను అమలు చేస్తుంది
- రైతు తొలుత తన ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది
- ఆరుగాలం శ్రమించిన రైతు.. తాను పండించిన పంటను విక్రయించేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి**

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియను కూటమి ప్రభుత్వం సులభతరం చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.
వాట్సప్ నెంబర్ ఇదిగో..
ఆదివారం అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కోసం.. రైతులు తమ సమయం వృథా కాకుండా వాట్సప్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. - మిగతా 3లో



## ప్రధాని మోదీకి నైజీరియాలో సత్కారం

- ఆయనకిది 17వ అంతర్జాతీయ అవార్డు..
- ప్రధాని మోదీకి నైజీరియాలో ఘన స్వాగతం లభించింది.
- ఒక దేశం ప్రధాని మోదీకి ప్రధానం చేస్తున్న 17వ అంతర్జాతీయ అవార్డు ఇది.

# ఏపీలో మార్పు తీసుకొచ్చి చూపించా

- వైసీపీని ఓడించలేరు అంటే ఓడించి చూపించా
- తనకు మరాఠీ భాష అంటే గౌరవం
- నా పిల్లలు ఇద్దరితో నేను మరాఠీలో మాట్లాడుతాను
- బల్లార్పూర్ సభలో పవన్ కల్యాణ్
- మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం
- భాషపై గౌరవంతో మరాఠీ నేర్చుకున్నానని వెల్లడి
- ప్రతి ఒక్కరూ కనీసం ఐదు భాషలు నేర్చుకోవాలన్న ఏపీ డిప్యూటీ సీఎం
- మహారాష్ట్రలో పవన్? కల్యాణ్? 'జై తెలంగాణ' నినాదం
- మహారాష్ట్రలో బీజేపీ తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్న జనసేన అధినేత
- ఆ ప్రాంతంలో తెలంగాణ వారు ఎక్కువగా ఉన్నారని గుర్తు చేసిన పవన్ కల్యాణ్
- తెలంగాణ పోరాటాల గడ్డ అంటూ ప్రసంగం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల తరఫున నేడు రెండో రోజు ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ మధ్యాహ్నం ఆయన బల్లార్పూర్ లో ఎన్డీయే అభ్యర్థి సుధీర్ ముంగటివార్ కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ... తనకు మరాఠీ భాష అంటే గౌరవం అని వెల్లడించారు. భాష పట్ల గౌరవంతో మరాఠీ నేర్చుకున్నానని, తన ఇద్దరు పిల్లలతో మరాఠీలో మాట్లాడతానని తెలిపారు. విదేశీ భాషలు నేర్చుకోవడంపై ఆసక్తి చూపించే మనం... మన సరిహద్దు రాష్ట్రాల భాషలు కూడా నేర్చుకోవాలి కదా అని సున్నితంగా చురక అంటించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఐదు ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.
ఇక, రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ... తాను ఏపీలో మార్పు తీసుకొచ్చి చూపించానని, వైసీపీని ఓడించలేరు అంటే - మిగతా 3లో



## మరో రూట్‌లో పట్టాలెక్కనున్న అమృత్ భారత్ రైలు

- ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికుల రాకపోకలు
- వందే భారత్ తర్వాత కొత్తగా అమృత్ భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.
- సమాచారం మేరకు ఈ అమృత్ భారత్ రైలు ఈ ఏడాది చివరి నాటికి రాజస్థాన్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం
- తొలి దశలో 26 రూట్లలో అమృత్ భారత్ రైళ్లను నడిపేందుకు ప్రణాళిక




## ఆప్‌కు షాక్.. పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ మంత్రి కైలాష్

- ఆగస్టు 15 జెండా వివాదమే కేజ్రీవాల్, గెహ్లోట్ మధ్య చిచ్చుకు కారణం
- పార్టీలోని అనేక లోపాలను ఆయన ఎత్తిచూపారు
- రాజకీయ ఆశయాలు, ప్రజల పట్ల పార్టీ నిబద్ధతను ప్రశ్నించారు.
- కైలాష్ నిష్క్రమణ తర్వాత.. ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్

# రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి

- తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగం
- తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ రామ్మూర్తినాయుడు మృతి
- స్వగ్రామం నారావారిపల్లెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పాడె మోసిన చంద్రబాబు, నారా లోకేశ్
- భారీగా తరలి వచ్చిన జనం
- నారావారిపల్లెకు తరలివచ్చిన టీడీపీ నేతలు, అభిమానులు



# ధాన్యం విక్రయించేందుకు వాట్సాప్ సేవలు

-మొదటిపేజీ తరువాయి

ఆ క్రమంలో 73373-59375 నెంబర్‌కు వాట్సప్‌లో హై అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

**ఇలా చేయండి..**

అయితే రైతు తొలుత తన ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం రైతు పేరు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ధాన్యం విక్రయించి దలచిన కొనుగోలు కేంద్రం పేరు ఎంచుకుని.. వాటి వివరాలకు జవాబులు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అన్నీ పూర్తయ్యాక ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు.. తన ధాన్యం విక్రయించాల్సిన స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుందని ఆయన సోదాహరణగా వివరించారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం విక్రయించే తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని సూచించారు.

**సమయం ఆదా...**

దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు



రైతులు వేచి ఉండటం ఇకపై ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలోనే తమ ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్‌ను అమలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందులో భాగంగా ఈ వాట్సప్ నెంబర్ ద్వారా.. వెంటనే ధాన్యం కొనుగోలుకు చర్యలు ప్రారంభమయ్యేలా ఈ యాప్ రూపొందించినట్లు ఆయన చెప్పారు.

**గత ప్రభుత్వంలో అన్ని..**

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఇటీవల కోలువు తీరింది. అనంతరం.. రాష్ట్రాభివృద్ధిపైనే కాకుండా వివిధ రంగాలకు చెందిన సమస్యలపై దృష్టి సారించింది. ఆరుగాలం శ్రమించిన రైతు.. తాను పండించిన పంటను విక్రయించేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అందుకు గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న సంఘటనలు కొకోల్లలు. చివరకు ధాన్యం బస్తాల సంచులు సైతం ప్రభుత్వానికి విక్రయించాలంటూ నాటి ప్రభుత్వం కండిషన్ల మీద కండిషన్లు పెట్టింది. దీంతో పంట పండిన నాటి నుంచి దానిని విక్రయించి.. చేతికి ఆ పంట నగదు వచ్చే వరకు రైతులు పడిన ఆవేదన అంతా ఇంతా కాదు.

అలాంటి వేళ కూటమి ప్రభుత్వం రైతులు.. తమ ధాన్యం కొనుగోలు చేసేందుకు వాట్సప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో రైతు.. తాను పండించిన పంటను విక్రయించేందుకు సులువైన మార్గం లభించినట్లు అవుతుంది.

# అసెంబ్లీ సమావేశాలు వన్ సైడ్...
# ఎంత వరకు... ఉపయోగం

**విజయవాడ :** ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ దేవాలయం లాంటిది. ఎన్నికలు జరిగేది ప్రజాప్రతినిధుల్ని ఎన్నుకోవడానికి. వారు చేయాల్సిన పని అసెంబ్లీలో చర్చించి చట్టాలు చేయడం.. ప్రజాసమస్యలపై మాట్లాడటం. అలాంటి సభ నిస్సారంగా జరిగితే..వన్ సైడెడ్‌గా ఉంటే ప్రజలకు కూడా ఆసక్తి ఉండదు.కానీ ఇప్పుడు ఏపీలో అదే జరుగుతోంది. వైసీపీ అసెంబ్లీని బహిష్కరిస్తామని రానే రాబోమని స్పష్టం చేసింది. అయితే అధికార పక్షం వైసీపీని సభకు వచ్చేలా చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. అధికారపక్షం చొరవ తీసుకుని వైసీపీతో సంప్రదింపులు జరపాలన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హోరాహోరీగా సాగుతున్నాయి. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో పెద్దగా చర్చలకు అవకాశం ఉండేది కాదు.కానీ ఇప్పుడు ప్రతి అంశంపై విస్తృతంగా చర్చిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఆసక్తి రేపేలా ఉంటున్నాయి. అయితే ఏపీ అసెంబ్లీ సమావేశాలు మాత్రం ఏకపక్షంగా మారిపోయాయి. విపక్షంగా పూర్తి స్థాయిలో బాయ్ కాట్ చేయాలని నిర్ణమయించడమే దీనికి కారణం. మొదటి సమావేశాల సమయంలో అందరూ హాజరయ్యారు. కాకపోతే అప్పుడు ప్రమాణ స్వీకారాల సమయం.చర్చలు జరగలేదు. అయినా ఆ సమావేశాలపై ప్రజలు ఆసక్తి చూపించారు. కానీ బడ్జెట్ సమావేశాల్లో విపక్షం లేకపోవడంతో అక్కడ ప్రజాసమస్యలపై చర్చలు జరిగినా ప్రశ్నించడానికి ప్రతిపక్షంలేదు కాబట్టి ప్రజలు కూడా ఆసక్తి చూపించడం మానేశారు. ప్రతిపక్షం ప్రజాతీర్పును గౌరవించి సభకు వెళ్లాలన్న అభిప్రాయం ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల తరపున మాట్లాడాల్సి ఉంది. అయితే జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా స్పీకర్ ఇవ్వాలంటున్నారు. కానీ అలా ఇచ్చేది తాము కాదని ప్రజలే అని.. ప్రజలు ఇవ్వలేదని స్పీకర్ తేల్చేస్తున్నారు.




తాము కాక మరో పార్టీ లేనప్పుడు ఇంకెవరికి ప్రతిపక్ష హోదా ఇస్తారని జగన్ ప్రశ్నిస్తున్నారు. ఆయన వాదనలో మెరిట్ ఉందా లేదా అన్న సంగతి పక్కన పెడితే.. హోదా ఉన్నా లేకపోయినా జగన్మోహన్ రెడ్డి ఖచ్చితంగా ప్రతిపక్ష నేతే. దాన్ని ఎవరూ కాదనలేరు. ఆ హోదాలో ఆయన ప్రశ్నించవచ్చు. మాట్లాడేందుకు సమయం ఇస్తారా లేదా అన్నది తర్వాత సంగతి ముందు అసెంబ్లీకి వెళ్తేనే కదా ఆ విషయం తెలుస్తుందని సహజంగా ప్రజలకు వచ్చే సందేహం. దీనిపై తర్వాత అయినా వైసీపీ ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిందే. జగన్ అసెంబ్లీకి రావాలని అయ్యన్నపాత్రుడు చాలా సార్లు పిలుపునిచ్చారు. కానీ ప్రభుత్వం వైపు నుంచి మాత్రం ఎలాంటి ప్రయత్నం జరగలేదదు. సాధారణంగా సభా వ్యవహారాల్లో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు చర్చలు జరుపుకుని సభను నిర్వహించుకుంటారు. అలాగే ఇప్పుడు కూడా వైసీపీతో టీడీపీ నేతలు సంప్రదింపులు జరపాలని అంటున్నారు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోయినా.. ఇతర అంశాలపై ఒప్పించి వారిని సభకు వచ్చేలా చూడాలని అంటున్నారు. అయితే ఇప్పటి వరకూ అధికారపక్షం నుంచి ఇలాంటి ప్రయత్నాలు జరగలేదు. టీడీపీ ఈ విషయంలో కాస్త చొరవ తీసుకుంటే ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడినట్లు ఉంటుందన్న అభిప్రాయం మాత్రం వినిపిస్తోంది. మరి టీడీపీ ఆ విషయంలో ఏమైనా ఆలోచిస్తుందా.. రాకపోతే మాకే మంచిదని సైలెంట్‌గా ఉంటుందా ?

# నదుల అనుసంధానం అంటూనే
# పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నాలు

**పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి**
**రేపు విజయవాడలో వామపక్ష పార్టీల నిరసన**
**సాగునీటి ప్రాజెక్టులు, నదీ జలాల సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.**

**విజయవాడ :** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని హనుమాన్‌పేట దాసరి భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్‌తో కలిసి రామకృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే రూ. 25 వేల కోట్లు కేంద్రానికి ఆదా అవుతుందన్నారు. కుడి, ఎడమ కాల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, దీంతో నిధులు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర చర్యల వల్ల పోలవరం ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బ తింటాయన్నారు. సీఎం చంద్రబాబు ఈ అంశంపై స్పష్టత ఇవ్వడం లేదని, కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ మొదటి కేటాయింపులు చేసిందన్నారు. విభజన చట్టానికి వ్యతిరేకంగా కేటాయింపులు తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిపై పారదర్శకంగా చర్చ జరగాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ విషయంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రానికారణంగా ప్రజా సమస్యలు చర్చకు రావటం లేదన్నారు. అందువల్ల చంద్రబాబు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.



పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టాయని చెప్పారు. సోమవారం ఇళ్ల లబ్దిదారులు సచివాలయాల్లో వ్యక్తిగత అర్జీలు సమర్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు ఇళ్ల లబ్దిదారులకు సహకారం అందిస్తారని చెప్పారు. ఇళ్ల స్థలాల అంశాన్ని గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుతాన్ని సీపీఐ విన్నవించినా లెక్కచేయలేదన్నారు. ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభ్కైవేలు మాత్రమే ఇచ్చిందన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకర ధరలు పెరిగిన కారణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లబ్దిదారులను భారీ ఎత్తున సమీకరించి అన్ని సచివాలయాల్లో పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించేలా సీపీఐ నాయకత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

**రేపు విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ విజయవాడలో వామపక్ష పార్టీల నిరసన:**

ఎఫ్‌పీపీసీఏ చార్జీల పేరిట ప్రజలపై రూ. 6,072 కోట్ల భారాన్ని విధిస్తూ ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. మరో రూ.11820 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపుపై ఏపీఈఆర్సీ విధించిన అభ్యంతరాల గడువును నవంబర్ 19 వరకు ఇచ్చిందని, సీపీఐ తన అభ్యంతరాలను తెలియజేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకొస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచబోమని, వీల్కైతే తగ్గించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు దాదాపు రూ.18 వేల కోట్ల విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమవ్వడంపై విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున ఏనాడూ విద్యుత్ భారాలను మోపలేదన్నారు. అసలే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న ప్రజలపై వేలకోట్ల భారాలను మోపడం దుర్మార్గం అన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నవంబర్ 19న పది వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 20 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి, విద్యుత్ చార్జీల భారాలపై ప్రజలను చైతన్యపరచనున్నట్లు వివరించారు.

నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పినా ఎవరూ ధరలు తగ్గించటం లేదన్నారు. మంత్రుల మాటలు ఎవరూ ఖాతర్ చేయటం లేదన్నారు. ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేశారని చెప్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇసుకను నల్లబజారుకి తరలించి అధిక రేట్లకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు.

## తాను ఏపీలో మార్పు తీసుకొచ్చి చూపించా

-మొదటిపేజీ తరువాయి

ఓడించి చూపించానని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మరాఠా ప్రజలకు కూడా ఎన్డీయే ప్రభుత్వాన్ని గెలిపించి, అభివృద్ధి కొనసాగేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, బల్లార్పూర్ అభివృద్ధి చెందాలన్నా, రూ.లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా మహారాష్ట్ర అవతరించాలన్నా... ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.



**మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ 'జై తెలంగాణ' నినాదం**

మహారాష్ట్రలో జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'జై తెలంగాణ' నినాదం చేశారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్ బీజేపీ తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పర్యటించిన ప్రాంతాల్లో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉండటాన్ని గుర్తు చేశారు.

**తెలంగాణ పోరాటాల గడ్డ**

"మీ అందరిలో చాలా మంది పక్కనే ఉన్న తెలంగాణ నుంచి వచ్చారు. జై తెలంగాణ. మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందో... నాకు ఇష్టమైన పాట మీకు తెలుసుకదా! బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి... ఏ బండి వెనుక పోతవ్ కొడకో నైజాము సర్కారోడ... అలాంటి పోరుగడ్డ తెలంగాణ నుంచి వచ్చారు మీరు. మీరు మహారాష్ట్రలో ఉన్నా తెలంగాణ పోరాట స్ఫూర్తితో గుండెల్లో మరాఠా శౌర్యాన్ని నింపుకొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది" అని పేర్కొన్నారు.

**భారీగా స్పందన..**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించినప్పుడు స్థానికుల నుంచి, అభిమానుల నుంచి భారీ స్థాయిలో హర్షం వ్యక్తమైంది. ఆయన ప్రసంగించినంత సేపూ మంచి స్పందన కనిపించింది.

## రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి...



**తిరుపతి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆదివారంనారావారిపల్లెలో పూర్తయ్యాయి. తల్లిదండ్రులను అంతిమ సంస్కారాలు చేసిన చోటే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. స్వగ్రామమైన నారావారిపల్లెలో ఆదివారం నాడు ప్రభుత్వ లాంఛనాల నడుమ అంత్యక్రియలు ముగిశాయి. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తినాయుడు హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్ర పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. పార్థివదేహాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుండి రేణిగుంటకు తీసుకొచ్చి, అక్కడి నుండి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు తరలించారు. అభిమానులు, ఆప్తులు, బంధుమిత్రులు, నేతలు, ప్రజల సందర్శనార్థం నారావారిపల్లెలోని సీఎం చంద్రబాబు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు.

మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు రామ్మూర్తినాయుడుకి నివాళులర్పించారు. చంద్రబాబు, లోకేశ్, రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులు ఇందిర, రోహిత్, గిరీశ్ లను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ జనసందోహం మధ్య రామ్మూర్తినాయుడి అంతిమయాత్ర ప్రారంభమైంది. రామ్మూర్తినాయుడుని చివరి చూపు చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ్ముడి పాడెను చంద్రబాబు మోశారు. లోకేశ్ కూడా చిన్నాన్న పాడెను మోశారు. తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూరనాయుడు అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలోనే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తినాయుడి అంతిమ సంస్కారాలు చేపట్టారు.

## విశాఖకు మహర్దశ




-మొదటిపేజీ తరువాయి

దొరకనుంది. 2032 నాటికి ఈ ప్లాంట్ నుంచి 60 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఈ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తులో అధిక భాగం రాష్ట్ర అవసరాలకు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఇందులో 50 శాతం వాటాను ఏపీజెన్కోతో పెట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎన్టీపీసీ, జెన్కోల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది.

**రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన.?**

ఇదే పర్యటనలో ప్రధానితో విశాఖ రైల్వేజోన్‌కు కూడా శంకుస్థాపన చేయించాలన్న ప్రణాళిక కూడా ఉంది. అయితే వాల్తేరు డివిజన్‌పై మరికొంత స్పష్టత రావల్సి ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు దానిపై దృష్టి సారించారు. మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రారంభించింది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## శ్రీ రామ పాదుకా పట్టాభిషేకంలో



## రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

ప్రకాశం జిల్లా వికాస తరంగిణి సౌజన్యంతో పద్మ విభూషణ్ శ్రీశ్రీశ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన శ్రీమన్నారాయణ (తరువాయి 4లో...)



# మొక్కలు తెచ్చారు నేలపాలు చేశారు

# ప్రభుత్వ ధనం నేలపాలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 17)

ప్రతి గ్రామంలో పచ్చదనం విరజిల్లాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వనం మనం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆదేశాలను గాలికి వదిలేసి పెద్దారవీడు మండలానికి గ్రామాలలో మొక్కలు నాటాలని మండల అభివృద్ధి అధికారి జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులకు తెలియజేసినప్పటికీ అవి నామమాత్రంగా మండల కార్యాలయం ఆవరణంలో మాత్రమే మొక్కలు నాటి అధికారులు చేతులు దులుపుకున్నారు. మిగిలిన మొక్కలను ఏ పంచాయతీకి సరఫరా చేయకుండా ప్రభుత్వం ప్రతి మండలానికి మొక్కలు సరఫరా చేసినప్పటికీ ఆ మొక్కలను అధికారులు నేలపాలు చేసి ప్రభుత్వ ధనాన్ని వేల కోట్ల రూపాయలు నేలపాలు చేశారు. పెద్దారవీడు మండల కేంద్రం రైతు భరోసా ఆవరణంలో ఏర్పాటు చేసిన రూఫ్ వాటర్ ట్రక్చర్ పక్కనే అధిక సంఖ్యలో మొక్కలను నీలమట్టం చేశారు. వీటిని ఏ గ్రామానికి పంపించకుండా ఇక్కడే ఎవరికి ఉపయోగకరంగా లేకుండా పోయాయని కార్యాలయానికి వచ్చిన పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తూతూ మంత్రంగా వనం మనం కార్యక్రమం చేసి మొక్కలను గాలికి వదిలేసారని పలువురు గ్రామాలలో ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు దొంగలు తొక్కేసి తూతూ మంత్రంగా వనం మనం కార్యక్రమం నిర్వహించి వచ్చాము పోయామా అన్నట్టు అనే నినాదంగా తూతు మంత్రంగా వనం మనం కార్యక్రమం నిర్వహించారు. దీంతో భారీ ఎత్తున మొక్కలు ఎంపీడీవో కార్యాలయం వెనకమాల ఎండిపోతున్న వైనం అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం నేల పాలవుతున్నాయి. అధికారులు స్పందించి దీనిపైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ రికార్డు అప్పగించకుంటే పాలన జరిగేదెట్లా ?

### జరుగుమల్లి వీవోఎల చర్యలతో తల పట్టుకుంటున్న అధికారులు

### చర్యలు లేవు బుజ్జగింపుతో తప్పని ఇబ్బందులు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, నవంబర్ 17)

గ్రామీణ ప్రాంతాలలో మహిళా సాధికారిత సాధించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన చర్యలు రాజకీయ నాయకులకు ఏటిఎంగా తయారయింది. జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు డ్వామా పిడి పర్యవేక్షణలో మండల స్థాయి విఓఏల పర్యవేక్షణలో గ్రూప్‌లు పనిచేస్తున్నాయి. జరుగుమల్లి మండలంలో పొదుపు మహిళలు, డ్వామా అధికారుల పర్యవేక్షణలో పని చేసే గ్రూప్‌లు క్షేత్ర స్థాయి పర్యవేక్షక అధికారుల చర్యలతో అధికారిక కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ రికార్డు తమ వ్యక్తిగత రికార్డులా భావించి దినసరి కార్యాలయ కార్యకలాపాలు జరగనివ్వకుండ అడ్డుకుంటుండడంతో బాధితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో సాధారణ ఎన్నికల అనంతరం వివోఏ వ్యవహారంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మండల స్థాయిలో ఎపిఎం నిర్వహణ పర్యవేక్షణలో వివోఏ కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంది. కానీ గతంలో ఈ భాద్యతలు నిర్వహించిన వారితో అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో తొలగించి వారి నుండి రికార్డులు తిరిగి తీసుకున్నారు. కానీ గతంలో పని చేసి అక్రమాలకు పాల్పడ్డారని తొలగిస్తే ముఖ్యమైన ప్రభుత్వ రికార్డు అప్పగించకుండా దినసరి కార్యాలయ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు వీలు లేకుండా, రికార్డు ఇవ్వ కుండా విధులను అడ్డుకుంటున్నా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. దాంతో ముందుకుపోతే గొయ్యి వెనక్కి పోతే నుయ్యి అన్న చందంగా మండల స్థాయి అధికారుల పరిస్థితి తయారయింది. కరవ మంటే కప్పకు కోపం.... విడవమంటే పాము కి కోపం అన్న చందంగా ఉన్న ఈ పరిస్థితి నుండి చక్కదిద్దాల్సిన అధికారులు పట్టీ పట్టనట్లు ఉన్నారు. స్థానికంగా వస్తున్న వత్తిడి తో మండల స్థాయి అధికారులు పోలీస్‌ని ఆశ్రయించి ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు రికార్డు తమ దగ్గర ఉంచుకుని ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న మాజీ వివోఏ నుండి రికార్డు తిరిగి ఇప్పించాలని కోరనున్నట్లు తెలుస్తుంది.



# ఎన్నికల తర్వాత అందరూ ఒకటే

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్, కాన్వెంట్స్ అసోసియేషన్ ఒంగోలు పట్టణ శాఖ నూతన అధ్యక్షురాలిగా చందమామ శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ కరస్పాండెంట్ ఇవీఎస్ లక్ష్మి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, (తరువాయి 4లో...)




# చంద్రగిరి రాజకీయాల్లో కీలకం రామ్మూర్తినాయుడు

### మంచి వ్యక్తిత్వం ఉన్న నేతను కోల్పోవడం బాధాకరం

### మంత్రి క్యాంపు కార్యాలయంలో నారా రామ్మూర్తినాయుడుకు ఘన నివాళి

### నివాళులర్పించిన మంత్రి నారాయణ, కోటంరెడ్డి, అజీజ్, రూప్‌కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)

నెల్లూరు నగరం.. గోమతి నగర్‌లోని మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడుకు ఘన నివాళి కార్యక్రమం జరిగింది. రామ్మూర్తి నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటుచేసి.. మంత్రి నారాయణతోపాటు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు.. రామ్మూర్తినాయుడు 1952లో జన్మించారని.. 1994 లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. చంద్రబాబునాయుడుకు అన్నివిధాలా చేదోడు వాదోడుగా ఉంటూ.. చంద్రగిరి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆయనకు ఇద్దరు పిల్లలని.. వారిలో నారా రోహిత్ చిత్రసీమలో హీరోగా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి తీరనిలోటని ఈసందర్భంగా తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అలాగే.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి నారాయణ కోరారు. అజీజ్,కోటంరెడ్డి మాట్లాడుతూ..... రామ్మూర్తి నాయుడు గతంలో చంద్రబాబునాయుడుకు ఎంతో అండగా ఉండేవారన్నారు. ఆయన అకాల మరణం చంద్రబాబునాయుడు కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఈసందర్భంగా వారు తెలిపారు.. (తరువాయి 4లో...)



వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# ఎన్నికల తర్వాత - అందరూ ఒకటే






ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఎన్నికలు అప్పుడే రాజకీయాలు అని, ఎన్నికల తర్వాత అందరూ ఒకటే అని, ప్రవేట్ స్కూల్స్ కి సంబంధించి ఏవైనా సమస్యలు తన దృష్టికి వచ్చిన వాటికి పరిష్కారం చూస్తానని ఏపిటీసిఏ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిటీసిఏ నూతన అధ్యక్షురాలు ఇవీఎస్ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రవేట్ స్కూల్స్ పని చేసేలా చూస్తానని, అసోసియేషన్ దృష్టికి వచ్చే సమస్యలను ఎంఎల్ఏ దామచర్ల జనార్ధన్‌రావు దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ప్రవేట్ స్కూల్స్ సభ్యులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్షిణి విద్యాసంస్థలు అధినేత గోరంట్ల రవికుమార్, సరస్వతి విద్యాసంస్థలు అధినేత రమణారెడ్డి, ప్రతిభా విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, యంఈఓ కిషోర్ బాబు, ఏపిటిసిఏ రాష్ట్ర అధ్యక్షులు పి ప్రకాష్, ఏపిటీసీఏ జిల్లా అధ్యక్షులు జాలిరెడ్డి, ఏపిటిసిఏ మాజీ అధ్యక్షులు ములకా రామిరెడ్డి, చందమామ, శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపు వీరాంజనేయులు, టిడిపి నాయకులు బందారు మదన్, ఇనాదుల విజయ భాస్కరరావు, ప్రవేట్ స్కూల్స్ కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

# చంద్రగిరి రాజకీయాల్లో కీలకం రామ్మూర్తినాయుడు

రూప్‌కుమార్ మాట్లాడుతూ.. కీలక దశలో.. విద్యార్థి దశ నుంచి చంద్రబాబునాయుడుకు అండగా ఉన్నారని తెలిపారు. రామ్మూర్తి నాయుడు మరణం అందరికీ బాధకలిగిస్తుందన్నారు. భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేతలు తాళ్లపాక అనురాధ, ముప్పాళ్ల విజేత, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రీ రామ పాదుకా పట్టాభిషేకంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

జియర్ స్వామి ఆద్వర్యంలో ఒంగోలు పివిఆర్ గ్రౌండ్స్‌లో జరిగిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం, శ్రీ రామ పాదుకా పూజల కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి లు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# బంగారు బాల్యాన్ని సంరక్షించాలి

## బాలల హక్కులను కాపాడాలి

స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 17)

నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు బంగారు బాల్యం విలువైనది అని అది బాలల ఉజ్జల భవిష్యత్తుకు నాంది కావాలి అని ,విద్య ప్రతి ఒక్కరికి చేరాలని బాలల హక్కుల ను కాపడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. బంగారు బాల్యం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని డివి పల్లి అంగన్వాడి కేంద్రంలో స్వయంకృషి సేవ సంస్థ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మా పిల్లలు మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడి సూపర్వైజర్ మూలే.వి ఎస్ పార్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బంగారు బాల్యాన్ని సంరక్షించాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా అబ్బాయిల కంటే ఆడపిల్లల్లోనే జరుగుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలు స్కూలు డ్రాప్ అవుట్ బాలికల్లోనే , ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో అధికంగా జరుగుతున్నాయని బాల్యవాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు చైల్డ్ లైన్ 1098 గాని పోలీసువారికి గాని, ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలకి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ రత్తమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఫణి కుమారి, కృష్ణవేణి, హెల్పర్ మల్లేశ్వరి, గట్ల .కొండారెడ్డి, కే మహేంద్ర, శ్యామల గురవయ్య, డ్వాక్రా మహిళలు , కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక కొరత సమస్యను తీర్చాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 17)

రాష్ట్రంలో ఇసుక కొరత వలన భవననిర్మాణ కార్మిక వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయింది దీనిపై ఈరోజు కంభం పట్టణంలో ప్రకాశం జిల్లా సీఐటీయూ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎమ్. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక కొరత వలన భవన నిర్మాణ కార్మికుల వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయిందని బతుకుదెరువు కోసం కార్మికులు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమీ చేయాలో దిక్కుదోచని పరిస్థితులలో కొందరు పొలం పనులకు, కొందరు ఆటోలు నడుపుకుంటూ, కొందరు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే పరిస్థితి వచ్చిందని, దీనికి బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే అని చిన్న చిన్న పనులు చేసుకొనే యజమానులకు ఇసుక దొరకని పరిస్థితి అని ట్రాక్టర్ ఇసుక ఆరు వేల రూపాయలు ధర పలుకుతుందని కొంతమంది బడాబాబులు ఇసుక నిల్వ చేసుకొని ఇష్టానుసారంగా ఇసుకను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని, కొంతమేర ఇసుక ఇప్పుడు లభిస్తున్నా అది కొందరు బడాబాబులకు ఊయోగపడుతుంది. కానీ యజమానికి లభించడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇసుక కొరతను తీర్చాలని, ఉచిత ఇసుక విధానం పూర్తిగా అమలు చేయాలని, భవననిర్మాణ సంక్షేమ బోర్డు తిరిగి పునరుద్ధరించాలని, కార్మికులకు సంక్షేమ పతకాలు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలని, ఇసుక స్టాక్ పాయింట్ కంభం పట్టణంలో ఏర్పాటు చేయాలని, దారిమల్లించిన సంక్షేమ నిధులు తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్రప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సిఐటియు నాయకులు ఆవులయ్య, అన్వర్, ఖాజావలి గిద్దలూరు, రాచర్ల, బేస్తవారిపేట, కంభం మండలాల భవననిర్మాణ కార్మికుల సంఘం కమిటీ కార్యదర్శులు, దానం, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి



ం(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

కొప్పోలు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు ఎస్సీ విద్యార్థులు కొప్పోలు గ్రామం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. ఆ మరణించిన శవాలను పోస్టార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ లోని మార్చిడీలో ఉంచగా మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వచ్చినటువంటి ఒంగోలు నగరం మేయర్ గంగాడ సుజాత దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు , గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు 10వ డివిజన్ కార్పొరేటర్ బెంగళూరు నరసయ్య తదితర నాయకులు అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి, గిరిజన ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా

## టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 17)

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం పార్టీ అధిష్టానం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిందని తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఆదివారం నాయుడుపేట పట్టణంలోని బి ఏం ఆర్ నగర్ లో ఉన్న కట్టా వెంకట రమణారెడ్డి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రమాదవ శాత్తు ఇబ్బందులు జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించడం కోసం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలి యజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పనిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 17)

కనిగిరి నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కనిగిరి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బాషా, సిహెచ్ నరసింహారావు (బుజ్జి) అన్నారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జరిగిన యూనియన్ డివిజన్ స్థాయి ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 25 నుండి మండలాల వారీగా ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యలు ఏమైనా న్యాయపరంగా ఉంటే యూనియన్ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ఐక్యంగా పోరాటం చేయటం జరుగుతుందని వారు తెలిపారు. సభ్యత్వ కార్యక్రమం ముగిసిన వెంటనే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు పి మహేష్, లక్ష్మణాచారి, చింతలపూడి వాసు, గోపిశెట్టి చెన్నారావు, అంజిరెడ్డి, కొండలరావు, బాదుల్లా, అగస్టీన్, నేలపాటి రవి, నజీర్ భాష, చిట్టి నరసింహారావు, చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందుల ఆరోగ్యం మంచిగా ఉండాలి

## -ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

మన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ , జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్ , జిల్లా టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు షేక్ షబ్బీర్‌ల అధర్వంలో పొదిలి లోని టైలర్స్ కాలనీ నందు గల ముస్లిం మద్రాసాలో ప్రత్యేక ప్రార్ధన ఖురాన్ చదివించి ఎమ్మెల్యే నారాయణరెడ్డికి ఆరోగ్యం మంచిగా ఉండాలని, రాజకీయంగా ఉన్నతస్థానంలో ఉండేవిధంగా చూడాలని అల్లహ్ ను దువా చేయడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం మదర్సాలోని పిల్లల కు భోజనం ఏర్పాటు చేపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రా సా నిర్వాహకులు మౌలానా రబ్బానీ, రఫీ మౌలానా పాల్గొన్నారు.

# పొదిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

ఆగిపోయిన పొదిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ తీర్మానించింది. నవంబర్ 15వ తేదీన జరిగిన పార్టీ ఐదవ మహాసభల తీర్మానాలను పార్టీ కన్వీనర్ పి బాల నరసయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పొదిలి పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు పొదిలి పెద్ద చెరువుకు సమ్మర్ స్టోరేజ్ పనులు ఎన్నికల ముందు హడావుడిగా వైసిపి ప్రభుత్వం ప్రారంభించి తర్వాత నిలిపివేసిందన్నారు. నిలిచిన సమ్మర్ స్టోరీ ట్యాంక్ పనులకు అవసరమైన నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.పొదిలి నగర పంచా యతీగా మరి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా ఎలాంటి మౌలిక వసతులకు నోచుకోలేద న్నారు. ఇటీవల పొదిలి పట్టణంలో మురుగు కాలువలు పై ఉన్న ఆక్రమణలు తొలగించిన నగర పంచాయతీ అధికారులు వెంటనే కాలువల నిర్మాణాలను పట్టించుకొలేదన్నారు. చేయలన్నారు.



దీనితో చిరు వ్యాపారస్తులు, ఇతర దుకాణాల వారు ఉపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణం ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలన్నారు. సాగునీటి వసతికి నోచుకోని పొదిలి ప్రాంతంలోని మూడు మండలాలను వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మూడు మండలాల పరిధిలో ఉన్న చెరువులకు వెలుగొండ ద్వారా నీటిని అందించేందుకు లింకు కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. నత్తనడకన సాగుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజా రవాణాను అందుబాటులోకి తేవాలన్నారు. పొదిలి పట్టణంలో రైల్వే స్టేషన్ నిర్మాణం అందరికీ అనువుగా ఉండేలా నిర్మించాలన్నారు. నగర పంచాయతీగా మార్చిన పొదిలి పట్టణానికి ప్రత్యేక నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు, సైడు కాలవల నిర్మాణం చేపట్టాలన్నారు. పట్టణంలో డివైడర్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలన్నారు. పొదిలి- కొండేపి రహదారిని రెండు వరుసలుగా మార్చాలన్నారు. పొదిలికి సమీపంలో ఉన్న ముసి వాగుకు సాగర్ నీటిని వదలాలని, అందులో గ్రానైట్ ఫ్యాక్టరీల వ్యర్థాలు వదలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఆధారంగా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. మూడు మండలాల పరిధిలో అత్యవసర వైద్యం కోసం పొదిలి వైద్యశాలను 100 పడకలకు మార్చి వసతులు కల్పించాలన్నారు. పొదిలి ప్రాంతంలో భూ కబ్జాదారులు ఆక్రమణల నుండి ప్రభుత్వ స్థలాలు, వాగులు, కుంటలు, పంట కాలువలు, ప్రభుత్వ పోరంబోకు ఇతర స్థలాలను కాపాడాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రతిపాదనలో ఉన్న అగ్నిమాప కేంద్రాన్ని త్వరగా ఏర్పాటు చేయాలి అన్నారు.మహిళా ప్రయాణికులు సౌకర్యార్థం పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. నిలువ నీడకు నోచుకోలేని పెద్ద బస్టాండ్ సెంటర్ లో ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సౌకర్యం కోసం మంచినీటి వసతి మౌళిక వసతులు కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గా పి బాల నరసయ్య కమిటీ సభ్యులుగా ఎం రమేష్, ఎన్ వెంకటేశ్వర్ రెడ్డి, కోటేశ్వరరావు, ఎస్.కె.బాజీ, ఎస్ నాగయ్య, ఎం పార్వతిలను ఎన్నుకున్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కు భారీ స్పందన

రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ

ప్రజా సేవలో డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 17)

పామూరు పట్టణం నందు మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల నందు డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎముకలు కీళ్ల సంబంధిత సమస్యల ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపు కు పామూరు మండలం నుంచి రోగులు భారీగా హాజరయ్యారు. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినట్లు డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎముకలు, కీళ్ల సమస్యలకు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వచ్చేదని నేడు మండల కేంద్రమైన పామూరులో వైద్యశాల ఏర్పాటు చేయడంతో వేలాదిమందికి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు రోగులు పాల్గొన్నారు.

# సపక్తక్రా జిల్లా జట్లు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

స్థానిక ఏబీఎం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుండి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వీరుల ప్రతిభ నిర్వహించిన క్రీడాకారులను ఎంపిక చేసినారు. బాలికల విభాగంలో : మేఘన, నందిని ,తేజ ,ప్రసన్న ,బ్రాహ్మణి , బాలుర విభాగంలో: హర్షవర్ధన్, శివ గురుబ్రహ్మం, శివ, ఇస్రోన్ , ఆకాష్, ఎంపికయ్యారు. వీరందరూ ఈ నెల 26 27 తేదీలలో నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు మండలంలో 27వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సపక్తక్రా ఛాంపియన్ పాల్గొంటారని జిల్లా అధ్యక్షులు యనమల సురేష్ గారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులని చైర్మన్ డాక్టర్ కృష్ణ సాయి, అధ్యక్షులు యనమల సురేష్ , కార్యదర్శి రవి ప్రసాద్ , బి శ్రీనివాస్ అభినందించారు.

# కార్పెంటర్స్ యూనియన్ ఏర్పాటు

నూతన అధ్యక్షులుగా సయ్యద్ మాజ్



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 17)

కంభం పట్టణంలో కంభం మండల కార్పెంటర్స్ అందరూ కలిసి ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షులుగా సయ్యద్ మాజ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా విశ్వరూపాచారి , గౌరవ సలహాదారులుగా షేక్. మీరావలి, షేక్. అల్తాఫ్ హుస్సేన్, షేక్. షెక్షావలి, నల్లగట్ల సుబ్రమణ్యం. ఉపాధ్యక్షులుగా బూమోజి కృష్ణమాచారి, షేక్. రియాజ్. ప్రధాన కార్యదర్శిగా షేక్. నాయబ్. సంయుక్త కార్యదర్శులుగా డి. ఖాసీంవలి, బూమోజి సుబ్బరాచారి, కోశాధికారిగా సిహెచ్. వెంకట రమణయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అనుమర్ల బాలు, వేముల సుబ్రహ్మణ్యం వీరిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు సయ్యద్. మాజ్ మాట్లాడుతూ ఇకనుంచి అందరం కలిసిమెలిసి పనులు చేసుకుందామని. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకొని రావాలని సమస్యలను తొందరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సయ్యద్. నూరుల్లా ఖాద్రి పాల్గొని నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించినందుకు కార్పెంటర్స్ అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూరుల్లా ఖాద్రి మాట్లాడుతూ అందరూ కుల, మతాలకు అతీతంగా కలిసిమెలసి ఉంటూ ఒకరికొకరు సహకరించుకోవాలని కంభం మండల కార్పెంటర్సులను సలహాలు సూచనలు ఇచ్చి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనాధ శవయాత్రను అడ్డుకున్న తాలూకా ఎస్ఐ కృష్ణ పావని పై మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తాం

దళిత నేత నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

టెర్రరిస్టు శవయాత్రను అడ్డుకున్నట్టు కర్ణాటక అనాధ యశోద సవయాత్రను అడ్డుకున్న ఒంగోలు తాలూకా ఎస్సై కృష్ణ పావని పై మానవ హక్కుల కమిషన్ తో ఫిర్యాదు చేస్తామని దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు తెలిపారు. తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నీలం నాగేందర్ రావు మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చి కొనకన మెట్లకు చెందిన ముత్తయ్య అనే మోసగాడు చేతిలో మోసపోయి పోలీస్ అలసత్వం వలన యశోద అను బంజారా యువతి ఒంగోలులో చనిపోయినది అన్నారు . మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి 45 రోజులుగా తిరిగి గత్యంతరం లేక చివరికి ఈ నెల 11న ఒంగోలు ఎస్పీ ఆఫీసు వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈ నెల 15న తారీఖున మరణించింది అని అన్నారు. పోలీస్ అధికారులు వాళ్ల బంధువులకు తెలియజేసిన శవాన్ని కూడా తీసుకెళ్లలేదు అని అన్నారు ఒంగోలు మార్చురీ లో ఉన్న యశోద శవానికి తాము అంత్యక్రియలు చేస్తామని ఒంగోలు తాలూకా సిఐ అజయ కుమార్ కు శుక్రవారం రోజు తాము తెలిపామన్నారు. ఒంగోలు కమ్మ పాలెం స్మశానములో శవానికి అంత్యక్రియలు జరపటానికి అంబులెన్స్ లో శవాన్ని తీసుకెళ్లడానికి , గుంట తీసి పూడ్చి పెట్టడానికి తాను ఫోన్ పే ద్వారా డబ్బులు కూడా చెల్లించామన్నారు. కానీ శుక్రవారం నాడు యశోద శవానికి పోస్టుమార్టం జరగలేదన్నారు. సింగరాయకొండలో అనాధ శవాలను అంతిక్రియలు చేసే బంగారు బాబు ద్వారా యశోద అంత్యక్రియలు జరపదామని తాలూకా సిఐ కి తెలిపామన్నారు . కానీ శనివారం పోస్టుమార్టం అనంతరం తాము అమర్చిన అంబులెన్స్ లో యశోద శవాన్ని ఎక్కించినాక తాము యశోద మరణానికి కారకుడైన ముత్తయిను అరెస్టు చేయాలని ఫ్లెక్సీ తో నిరసన తెలుపుతుండగా ఒంగోలు తాలూకా ఎస్సై కృష్ణ పావని వీరంగం సృష్టించారన్నారు. దళితుల చేతుల్లోనుండి యశోద అంతిమయాత్ర ఫ్లెక్సీ ని లాగేసారు అన్నారు. మీడియా ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు పై పోలీసులు ప్రదర్శించారన్నారు . అనాధ యశోద శవం ఉన్న అంబులెన్స్ ని తిరిగి మార్చులోకి తీసుకెళ్లారు అన్నారు.

అప్పటికప్పుడు మున్సిపాలిటీ వాళ్ళని పిలిపించి శవాన్ని ఆటోలో తీసుకువెళతామని రంకె లేసారు అన్నారు. అనాధకు అంతిమయాత్ర తెరవడానికి అడ్డుపడి తాలూకా ఎస్ఐ కృష్ణ పావని ఖాకీ కౌర్యం చూపించారన్నారు. 40 రోజులుగా పోలీసులు చుట్టూ తిరిగి పోలీసులు పట్టించుకోకపోవడంతో మోసగాడైన ముత్తయిను అరెస్టు చేయకపోవడంతో ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసి ఆత్మహత్య చేసుకొని చనిపోయిన అంతిమయాత్రలో మానవత్వం లేవకుండా తాలూకా ఎస్ఐ కృష్ణ పావని టెర్రరిస్టు శవ యాత్రని అడ్డుకున్నట్టు మానవ హక్కుల ఉల్లంఘన దళితులు చేపట్టిన అనాధ శవయాత్ర ఫ్లెక్సీని ఎస్సై అనే అహంకారంతో ఫ్లెక్సీని లాగి వేయటం దళిత నాయకులను అవమానించడం బెదిరించడం ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పరిధిలోకి వస్తుందని అన్నారు. అనాధ యశోద కూడా ఎస్టీ కులానికి చెందినదని అన్నారు. అందుకే తాలూకా ఎస్ఐ కృష్ణ పావని ఎస్సీ ఎస్టీ లపట్ల చులకన భావనతో ఫ్లెక్సీలను లాగేసి దళిత నాయకులను బహిరంగంగా అవమానించారన్నారు . ఈ మొత్తం ఘటన ఫోటోలు వీడియోలు పేపర్ కటింగ్ తో సహా మానవ హక్కుల కమిషన్కు తాలూకా ఎస్సై పై ఫిర్యాదు చేస్తున్నామని నీలం నాగేంద్రరావు తెలిపారు. గిరిజన నాయకులు గంటా సుబ్బారావు , దేవరపల్లి రమణయ్య కాకుమాను రవి మక్కెన వరపు కుమార్ తదితరులు ఉన్నారు

# ఏకేవీకేలో ఆర్ట్, క్రాఫ్ట్ ఫెస్ట్-2024






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు నేచర్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏకేవీకే కాలేజీ ,అంజయ్య రోడ్ - ఒంగోలు నందు ఆర్ట్, క్రాఫ్ట్ ఫెస్ట్-2024న ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా డ్రాయింగ్ కాంపిటీషన్ లో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్,కాలేజీ నుండి 221 మంది, క్లాసికల్ డ్యాన్స్ కు 25 మంది, క్రాఫ్ట్ 32 మంది , పబ్లిక్ స్పీకింగ్ కాంటెస్ట్ కు 15 మంది , పేరెంట్స్ 183 మంది ఇతరులు 45 మంది పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నేచర్ సేవా ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షులు దరిమడుగు రాజశేఖర్,ఎన్ఎస్‌సీ ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు సురేష్ , ఏకేవీకే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు రెడ్డి ,పెయింటింగ్ , డ్రాయింగ్ కాంపిటీషన్ కు ఎగ్జామినర్ గా తిమ్మిరి రవీంద్ర ,క్రాఫ్ట్ ఎగ్జామినర్ గా ఫ్రీడవమ్ బర్డ్ స్కూల్ కరస్పాండెట్ మాల్యాద్రి నాయుడు , జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జేసీఐ ఒంగోలు నుండి కసిబిసి నాగేశ్వరావు, డాక్టర్ జి రవి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తన్నీరు సురేష్ , సమరసత సేవా ఫౌండేషన్ ఒంగోలు కన్వీనర్ ఉప్పుటూరి వెంకట్, ఎస్‌డీఎస్ అకాడమీ స్పోర్ట్స్, డ్యాన్స్ డైరెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

# వైభవంగా మాడిశెట్టి వారి వివాహ మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

ఆదివారం దర్శి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో మాడిశెట్టి శ్రీనివాసులు ఆదిలక్ష్మి ఏకైక కుమారుడు వరుడు సాయికుమార్, చాకిరాల శ్రీనివాసరావు ఆదిలక్ష్మి ఏకైక పుత్రిక వధువు వెంకట అఖిల (గాయత్రి)ల వివాహం రంగ రంగ వైభవంగా పాటకచేరి , వివిధ రకాల ఈవెంట్స్‌తో ఘనంగా జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గాండ్ల సంక్షేమ సంఘం పొదిలి యూనిట్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు దాసరి గురుస్వామి , రాష్ట్ర గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు , తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వధూవరులు భగవంతుని దయవల్ల పిల్లాపాపలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు చిట్టెంశెట్టి పెద్ద సుబ్బారావు, చిన్న సుబ్బారావు, అశోక్, అజయ్, అనూష, కోటేశ్వరి, సావిత్రి, ఏరువ వెంకటరామయ్య, అంజమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు వరికుంట్ల వెంకటేశ్వర్లు (సర్రైనోడు) చాకిరాల శేషగిరి చంద్ర, నలబోలు శివకృష్ణ, కోటేశ్వరరావు, నిమ్మయ్య, మాడిశెట్టి ప్రసాదు,తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాడిశెట్టి శ్రీనివాసులు ఆదిలక్ష్మి మాట్లాడుతూ వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



# ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా 20వ మహాసభలో ఈ నెల 19వ తేదీన పొదిలిలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ మహాసభలో విజయవంతం చేయాలని, అదేవిధంగా నవంబర్ 27, 28, 29 ,30వ తేదీలలో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన పొదిలిలో ప్రకాశం జిల్లా 20వ మహాసభలకు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా నవంబర్ 27,28 ,29, 30 తేదీలలో విజయనగరంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. కంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన విద్యార్థులోకం సమరశీల పోరు సాగించాలని పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయలు తక్షణమే విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులు ఆకలి కేకలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు తీర్చి పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు,సిద్ధలా వ్యవస్థలోకి చేరిన ప్రభుత్వ హాస్టల భవనాలు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మేం అధికారంలోకి వస్తే ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 15000 జమ చేస్తామని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు.ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమన్నారు. నూతనంగా జిల్లా కేంద్రం కాబోతున్న మార్కాపురంలో కూడా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లేదని తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఎనిమిది నియోజకవర్గ కేంద్రాలలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలి 38 మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ ప్రకాశం జిల్లాలో ఒంగోలు పట్టణంలో ప్రకాశం యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పటికీ వాటికి సొంత భవనం లేక హాస్టల్ వసతి కల్పించాలి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి విద్యార్థులను పెంచి పూర్తిస్థాయి యూనివర్సిటీకి ప్రభుత్వం నిధులు కేటాయించి యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రకాశం జిల్లాలో పొదిలి కేంద్రంలో ఈ నెల 19వ తేదీన ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా 20వ మహాసభలు నిర్వహించుకోబోతున్నాం ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలపైన చర్చించి భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆంజనేయులు ప్రకాశం జిల్లా నాయకులు పవన్ కుమార్ కార్తీక్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలినేని పద్మావతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల, వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 17)
పామూరు మండలం బోట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసుల తల్లి పోలినేని పద్మావతి నిన్న మరణించారు. విషయం తెలుసుకొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈరోజు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,పువ్వాడి రాంబాబు,కో-ఆప్షన్ సభ్యులు షైక్ నాయబ్ రసూల్,సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య,ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాసులు,పోలినేని శ్రీనివాసులు (చిన్న),ఆవుల రామకృష్ణ, బెన్ని, గుంజి రవీంద్ర,మల్లికార్జున, తలుపుల మాల్యాద్రి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)
ఆదివారం సాయంత్రం బెల్లంకొండ నగర్‌లో మార్కాపురం ఎమ్మెల్యే కందులు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ... కందుల నారాయణరెడ్డి పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి, మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. కందుల ఆధ్వర్యంలో త్వరలో పొదిలి పట్టణానికి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి నూతన బైపాస్ రోడ్డు నిర్మాణం, మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు, పశ్చిమ ప్రాంత రైతుల జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి బడ్జెట్లో 600 కోట్ల రూపాయలు కేటాయింపు చేశారు అన్నారు. టిడిపి ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి 12,000 వేల కోట్ల రూపాయలు,రాజధాని అమరావతి నిర్మాణానికి 15000 వేల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ కందుల రోహిత్ రెడ్డి, నాట్స్ (ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షులు) పాములపాటి మదన్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి , మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంసా , వీరిశెట్టి విద్యాసంస్థల సెక్రెటరీ ,కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ,ప్రసంగిస్తూ... భగవంతుడు కందుల నారాయణరెడ్డికి ప్రజలకు మరింత సేవ చేయడానికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేసి కందుల నారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంబాలపాడు టిడిపి నాయకులు కల్లూరి రవి కుమార్ రెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు(శైలు) ,కల్లూరి విజయభాస్కర్ రెడ్డి,నేలటూరి డిబ్బారెడ్డి తదితరులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియని వేగవంతం చేయండి

రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ
మంత్రి క్యాంప్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)
టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు..నెల్లూరులోని గోమతి నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన టిడిపి కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వం నమోదు కార్యక్రమంపై కార్యకర్తలు వారు అవగాహన కల్పించారు.. సభ్యత్వ నమోదును ప్రాధాన్యంగా తీసుకుని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని మంత్రి నారాయణ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి.. పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోలాహలాంగా నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)
నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు మాబాషా ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వందలాది మంది వై సి పి నాయకులు, కార్యకర్తలు కలిశారు. నెల్లూరు రాంజీ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి కార్యాలయానికి 52 వ డివిజన్ వైసీపీ నాయకులు మాబాషా గారి ఆధ్వర్యంలో 500 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.. జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అన్ని విధాల మేలు జరగాలని ఆకాంక్షిస్తూ.. మత పెద్దలు అల్లా ను ప్రార్థిస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో తామంతా పనిచేస్తామని.. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో , రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనల మేరకు పని చేస్తామని తెలిపారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 17)
ఈ నెల 18న పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో జాన్ సుందరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయితో పాటుగా గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, పత్రిక విలేకరులు, తప్పక హాజరు కావాలని తెలిపారు.

# వెంకయ్య నాయుడు సహకారంతో స్వర్ణాల చెరువు రూపురేఖలు మార్చాం

### స్వర్ణ లింగేశ్వర స్వామి జీర్ణోద్ధరణ మహాకుంభాభిషేకంలో మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)
టిడిపి హయాంలో అప్పటి కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు సహకారంతో స్వర్ణాల చెరువుని అభివృద్ధి చేశామని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.. కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు నెల్లూరు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గణేష్ ఘాట్ సమీపంలో ఆద్యంతం కన్నుల పండుగ సాగిన శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి జీర్ణోద్ధరణ మహాకుంభాభిషేకంలో మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు.. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2014-2019లో తాను మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో.. కేంద్రంలో మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు జిల్లా అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.. ఆయన సహకారంతోనే స్వర్ణాల చెరువును సుందరంగా తీర్చిదిద్దామని వెల్లడించారు.. భయంకరంగా ఉన్న ట్యాంక్ బండ్ రూపు రేఖలు మార్చామని.. మరో 15 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.. స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి జీర్ణోద్ధరణ మహాకుంభాభిషేకం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.. స్వర్ణ భారత్ ట్రస్టీ దీప వెంకట్ ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం కన్నుల పండుగగా సాగిందన్నారు.. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు..స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తో పాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్వర్ణ భారత్ ట్రస్టీ దీప వెంకట్ పాల్గొన్నారు.. అంతకుముందు శృంగేరి దక్షిణమ్నాయ శ్రీ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతులు శ్రీ శ్రీ విధిశేఖర భారతీమహా స్వామి, తుని తపోవనం పీఠాధిపతులు శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వార్ల కరకమలముల మీదుగా శ్రీ స్వర్ణలింగేశ్వర స్వామి వారికి మహా కుంభాభిషేకాలులు ఘనంగా ప్రారంభమయ్యాయి..

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

పొదిలి నవాబుమిట్టలోని ఆరోవ వార్డులోని 222 బూత్ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. సభ్యత్వ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాలేషా, ఖాదర్, రబ్బానీ, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై ఎస్ఐ దాడి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

మండలంలోని ఏలూరు, సల్లూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారి పై ఎస్ఐ వి వేమన, పోలీస్ సిబ్బంది ఆదవారం దాడి చేశారు. వారి వద్ద నుంచి 10 ద్విచక్రవాహనాలు, రూ.3,50,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు జూదర్లు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 17)

మార్కాపురం పట్టణంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అందిన సమాచారం మేరకు దాడిచేసి పట్టణంలో జరుగుతున్న పేకాట శిబిరంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ.62,790 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సైదుబాబు తెలిపారు.

## అంకేపల్లి గ్రామ పంచాయతీలో పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన ఏవో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, నవంబర్ 17)

మండలంలోని అంకేపల్లి గ్రామ పంచాయతీ గ్రామాలలో పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులంతా పొగాకును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పొగాకు సాగు చేయడం వలన గాలి, నీరు, భూమి కలుషితం అవుతున్నాయని దీనివలన శ్వాసకోశ, క్యాన్సర్, గుండె జబ్బులు వ్యాధులతో పాటు అనేకమంది మత్తుకు బానిసలు అవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అధిక మొత్తంలో పొగాకు పంటను సాగు చేయడం వలన ఈ ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ, మారుతున్న మార్కెట్ ధరలకు రైతులు ఇబ్బంది పడతారని, మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను రైతులు సాగు తగ్గించుకోవాలని దీనికి ప్రత్యామ్నాయ అపరాల పంటలైన శనగ, మినుము, బొబ్బర్లు, ఉలవలు వంటి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఇ. చిన్నబాబు ,గ్రామ నాయకులు పాలగుండ్ల భాస్కర్ రెడ్డి, ముత్తముల వెంకటేశ్వరరెడ్డి, పాలగుండ్ల కిషోర్‌రెడ్డి, యర్రంశెట్టి శ్రీను, మాకా కోటేశ్వరరావు,గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

## నగర సమస్యల పరిష్కారానికి రూ.900 కోట్లు నిధులు కేటాయించాలి
## సిపిఎం ఒంగోలు నగర మహాసభలో తీర్మానం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)

నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని, నగరంలో సమస్యలు పరిష్కారానికి రూ. 900 కోట్లు నిధులు కేటాయించాలని సిపిఎం నగర 13వ మహాసభ తీర్మానించింది. నగర మహాసభ సందర్భంగా ప్రతినిధుల సభ ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ లో ని కామ్రేడ్ దేవరంపాటి వెంకటసుబ్బయ్య నగర్ లో జరిగింది . సభకు చీకటి శ్రీనివాసరావు, ఎండి యాసిన్, జి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు.నగర కార్యదర్శి జి రమేష్ గత మూడేళ్లలో సిపిఎం చేసిన ఉద్యమాలు పోరాటాల గురించి మహాసభలో నివేదికలు ప్రవేశపెట్టారు. వాటి మీద చర్చించిన ప్రతినిధులు కొన్ని తీర్మానాలు చేశారు. ఇందులో ప్రధానంగా నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సభలో తీర్మానించారు. పోతురాజు కాలువఆధునీకరణకు నిధులు కేటాయించాలని పనులు తక్షణమే పూర్తి చేయాలని కోరారు.తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 400 కోట్లు నిధులు ఇవ్వాలని. మౌలిక సదుపాయాలు కల్పనకు రూ .500 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం పెట్టారు. ఈ నిధుల సాధనకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. శివారు కాలనీల అభివృద్ధికి ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని కోరారు. గుంతలు మయంగా ఉన్న నగరంలో గుంతలు పూడ్చాలని కోరారు. రోడ్ల మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలో పెద్ద డ్రైన్లు వెంటనే నిర్మించాలని కోరారు. టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి ,లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. అగ్రహారం గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. నగరంలో స్మశానా ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ,అక్కడ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.నగరంలో ఆస్తి పన్ను పెంపుపుదల నిలుపుదల చేయాలని కోరారు. గత ఎన్నికల ముందు ఒంగోలు నగరంలో ని పేద ప్రజలకు అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద రిజిస్ట్రేషన్ తో కూడిన పట్టాలు ఇచ్చారని ,లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలని, అక్కడ ఇల్లు నిర్మించాలని కోరారు. మహాసభల్లో ప్రతిపాదించిన తీర్మానాలను సభలో పాల్గొన్న ప్రతినిధులు ఆమోదించారు.

### ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా పోరాడండి

సిపిఎం నగర మహాసభలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు

నగర ప్రజలపై కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగర మహాసభ ఆదివారం సుందరయ్య భవన్లో జరిగింది. సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణ ప్రజలపై రోజురోజుకు భారాలు అధికమవుతున్న అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు రాష్ట్రం వెంటనే కరెంటు చార్జీలు పెంచేందుకు సమాయత్తమవుతుందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారీగా భారాలు మోపుతున్నారు అని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచ బోమని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు చెప్పినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు పెంచడంతోపాటు స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలను దోచుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, వాటిని అదుపు చేయడం లేదని చెప్పారు. ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి సిపిఎం కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ వారితో కలిసి పోరాడాలని కోరారు. ఒంగోలు నగరం రోజురోజుకు విస్తరిస్తుందని , కొత్త కొత్త పరిశ్రమలు రానున్నాయని, అక్కడ కార్మిక ఉద్యమాలు నిర్మించి వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి వి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసరావు,స్వామి, నగర కమిటీ సభ్యులు ఎస్ డి హుస్సేన్, తంగిరాల మహేష్, తదితరులు పాల్గొన్నారు. మహాసభకు ముందుగా పార్టీ జెండాను ఏవి పుల్లారావు ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ ప్రతినిధులు నివాళులర్పించారు.

# నీటి కుంటలను అభివృద్ధి చేసి వన్యప్రాణులను కాపాడాలి

## నరసింహ స్వామి భక్తులు విన్నపం
## నీటితో కనిపిస్తున్న కంసాలి(విశ్వబ్రాహ్మణుల) వారి కుంట



(షణ్ముఖ వెలుగు , మద్రిపూడి, నవంబర్ 17)

ఎంతో ప్రసిద్ధి గాంచిన ఋషులు తపస్సు చేసిన శ్రీ పృదుల గిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉన్నటువంటి నీటి కుంటలను అభివృద్ధి చేసి వన్యప్రాణులను ప్రాణాలతో కాపాడి రక్షించాలని నరసింహస్వామి భక్తులు కోరుతున్నారు. మద్రిపూడి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్నటువంటి మూడేళ్ల నాటి చరిత్ర కలిగిన పృధులగిరి వికసించిన కమలం వలె చుట్టూ కొండలు మధ్యలో లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఉండడం ఎంతో పుణ్యం చేసుకున్న పుణ్యభూమిగా పేరుంది నది. ఋషులు ఎందరో తపస్సు చేసినట్లు చరిత్రచెబుతుంది. కొండపైనున్న అడవిలో ఎన్నో రకాల వన్యప్రాణులు జీవిస్తున్నాయి. మారిన కాలానుగుణంగా పృదుల గిరి క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నరసింహ స్వామి క్షేత్రం పర్యాటక కేంద్రంగా మార్చేందుకు స్థానిక అధికార పార్టీ నాయకులు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మారి టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణల సహకారంతో పృదుల గిరి క్షేత్రానికి ఘాట్ రోడ్ మంజూరు నిధులు కొరకుగట్టి ప్రయత్నం చేస్తున్నారు. కొండపైనున్న సత్ర సముదాయముల దగ్గర 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారు.అందులో భాగంగా విశ్వబ్రాహ్మణుల కుంట సీతమ్మ కుంట కొత్త కుంట బచ్చుల వారి కుంట సాదం వారి కుంట లున్నాయి. ఇవి కాక ఫారెస్ట్ అధికారులు వన్యప్రాణులకు వీలుగా నీరు నిల్వ ఉండే విధంగా రాతి కట్టడాలనుఏర్పాటు చేశారు.ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేస్తే కొండపైనున్న కుంటలను అభివృద్ధి చేసి జలకలను సంతరించడంతోపాటు పశుపక్షాదులు వన్యప్రాణులకు త్రాగునీరు సౌకర్యం కలుగుతుందని అంతేగాక భూగర్భ జల సంపద పెరుగుతుందని కొండ ప్రాంతం అటవీ ప్రాంతం ఎల్లప్పుడు పచ్చగా రమణీయంగా చూపరులకు అందంగా ఆకర్షణీయంగా ఉంటుందని నరసింహ స్వామి భక్తులు కోరుతున్నారు.

# కంభం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూపాదేవి

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 17)

చారిత్రాత్మక కంభం చెరువును, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, తాము పూర్తి బాధ్యతను తీసుకుంటున్నట్లు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూపాదేవి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం చెరువు కట్టమీద శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన, బలిజల కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ కంభం చెరువును చూస్తుంటే తమకు గోదావరి, పాపికొండలు గుర్తుకు వస్తున్నాయని, దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, ఈ ప్రాంతం వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి తదితరుల సహకారంతో వచ్చే వనభోజనాలలోగా ఒక కొలిక్కి తీసుకువస్తానని ఆమె హామీ ఇచ్చారు. కంభం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి అనేది ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని తాము అర్థం చేసుకున్నామన్నారు. బలిజ సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కుప్ప రంగనాయకులు, అర్ధవీడు మండలాధ్యక్షుడు మేడూరి వెంకటరావు, బేస్తవారిపేట మండల అభివృద్ధి అధికారి ఆకుల వెంకట రంగనాయకులు, కొమరోలు పంచాయతీ ఈవో దేవరశెట్టి బ్రహ్మయ్య, కంభం మండల టిడిపి అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, గిద్దలూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలకు చెందిన, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, బలిజ సామాజిక వర్గీయులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా మహాప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)

ఆలయంలో మహాప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ చేసిన శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారు రూ.2.60 కోట్లతో ఆలయ గాలిగోపురం, రూ. 1.65 కోట్లతో ఆలయ మహాప్రకారం, 23 లక్షలతో రథశాల నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన స్వామివారు. భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల వేద మంత్రోచ్ఛరణలు, మంగళకర మేళతాళాలతో విధుశేఖర భారతీ మహాస్వామి వారికి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకస్వాములు. శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి వినమ్రపూర్వక స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి. ఆలయంలో వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు. నెల్లూరు జిల్లా విజయయాత్రలో భాగంగా బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు శ్రీకారం చుట్టారు.

## నేడు పొదలకూరులో శివపార్వతుల కళ్యాణం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)

పొదలకూరులోని శ్రీ కామాక్షితాయి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడో కార్తీక సోమవారం పురస్కరించుకొని 18వ తారీఖున శివపార్వతుల కళ్యాణం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలని వారి విజ్ఞప్తి చేశారు.

# పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధికి అధికారులు సహకరించండి

## ఎంపీపీ వాకా వెంకటరెడ్డి




(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 17)

అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసే అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి చెప్పారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షత న జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పొదిలి కొండేపి ఆర్ అండ్ బి రహదారి గుంతల మయమై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పట్ల పరిష్కారం చూపకపోయినా అధికారులు కనీసం మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశాలకు హాజరవడం కూడా కష్టంగా మారిందన్నా రు. సమావేశానికి గైరహాజరైన వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని ఎంపీడీవో జగదీష్ ను ఎంపీపీ వెంకటరెడ్డి ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి ఇవివి రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందనిచెప్పారు. వేమవరం చిలంకూరు గ్రామాలలో విద్యుత్ వైర్లు మనుషులకు తగిలే విధంగావేలాడుతున్నాయని ప్రమాదం జరిగే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పరిశీలించి లైన్లు ఎత్తులో లాగాలని జడ్పిటిసి సభ్యులు మాకినేని సుధారాణి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని ఎనిమిది గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణ పనులు జరుగుచున్నా య న్నారు.మండలంలో అద్దె భవనాలలో అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్న 13 సెంటర్లకు స్థలాలు కేటాయించాలని ఎంపీపీ వెంకటరెడ్డి అధికారులను కోరారు. ప్రభుత్వం భూగర్భ జలాలను సంరక్షించే భాగంగా వర్షపు నీటిని ఒడిసిపట్టే దానికోసం ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ట్రూప్ హార్వెస్టింగ్ పథకం ద్వారా 16 లక్షల రూపాయలు మంజూరయ్య అని చెప్పారు. ఇంటికి ఇంకుడు గుంటలు ద్వారా నీటిని నిల్వ చేసుకోవచ్చని విధానం ద్వారా ఇంకుడు గుంటలు అవసరమైన వారు ఆయా గ్రామ ఉపాధ్యాయ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియపరచవలనని ఏపీవో రాంబాబుచెప్పారు. పల్లెవనం పేరుతో 25 సెంట్లు ప్రభుత్వ స్థలంలో పార్కు ఏర్పాటుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. మర్రిపూడి చెరువుకు గైడ్వాల్ నిర్మించి వర్షాలకు చెరువు కట్ట మట్టి రోడ్డుపైకి రాకుండా నిరోధించి వాహన ప్రమాదాలను నివారించాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకురాగా ఇరిగేషన్ ఏఈ విశ్వనాథం వెంటనే స్పందించి ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. మండలంలో పారిశుద్ధ్యమను అభివృద్ధి చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని సమావేశంలో




పలువురు కోరారు. శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం మరమ్మత్తులు చేపట్టాలని సభ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎంపీపీ వెంకటరెడ్డి స్పందించి తన నిధుల నుండి రెండు లక్షల రూపాయలు ఇస్తానని వెంటనే పనులు ప్రారంభించమని ఏఈ జాలయ్యనుఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ మండల ప్రత్యేక అధికారి ఎస్. పద్మశ్రీ, జడ్పిటిసి సభ్యులు మాకినేని సుధారాణి, ఎంపీడీవో ఎన్. జగదీష్, తహసిల్దార్ ఎం జ్వాలా నరసింహారావు, ఏవో షేక్ కాసిం పీరా, పి ఆర్ ఏ ఈ ఎన్.జాలయ్య ఈ ఓ ర్డు ఏ సాంబశివరావు ఎంపీటీసీ సభ్యులు యు చిరంజీవి, ఏ శ్రావణి కే బ్రహ్మానంద రెడ్డి సర్పంచులు గంగిరెడ్డి రమణారెడ్డి పులిచెర్ల రామిరెడ్డి ఆనాల వెంకట్రావు కే సుబ్బయ్య పంచాయతీ కార్యదర్శులు ఎన్ శ్రీనివాసులు ఆరిఫా గాయత్రి,చెన్నయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇందిరా గాంధీ 107వ జయంతి ఘనంగా నిర్వహించండి

### నవంబర్ 19 జాతీయ సమైక్యత దినోత్సవం

### నియోజకవర్గ సమన్వయకర్తలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పిలుపు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

ఉక్కు మహిళ, భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటం కోసం తన చివరి రక్తం బొట్టు వరకు పోరాడిన మహా యోధురాలు, ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లాలోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని, వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నియోజకవర్గ సమన్వయ కర్తలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. ఇందిరా గాంధీ గారి107వ. జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవం గా నవంబర్ 19వ తేదీన ఘనంగా నిర్వహిస్తారని ,జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లో శ్రీమతి ఇందిరా గాంధీ 107 వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గసమన్వయకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించాలని సైదా కోరారు.

# మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 17)

చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామమూర్తి నాయుడుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు ఘన నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కన్నుమూసిన విషయం తెలిసిందే.దీనితో టిడిపి నేతలు కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నాయుడుపేట పట్టణంలోని బి.ఎం.ఆర్ నగర్ లో ఉన్న కట్టా వెంకటరమణారెడ్డి నివాసం వద్ద నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలనికోరారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# కందుల జన్మదిన సందర్భంగా పంచాయతీ కార్మికులకు అన్నదానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశ్వనాథపురంలోని కాలేజీ రోడ్డు వద్ద, పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కటింగ్ కార్యక్రమాలను మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, ఇతర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులకు భారీగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల తెలుగు యువత అద్యక్షులు పోపూరి నరేష్‌బాబు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం భాష, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, మౌలాలి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# విద్యార్థులకు పాటల పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 17)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం 57వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు పాటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎస్‌బీఐ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ వి.బాలకోటయ్య వ్యవహరించారు. ప్రతి రోజూ జరిగే పోటీలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజు ఈ నెల 20వ తేదీన బహుమతులు అందజేయబడునని గ్రంథాలయ పాలకుడు డి .కోటేశ్వరావు తెలియజేశారు.



# వనమా శేషయ్య పద్మావతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సహాయ సౌకర్యములు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)

కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని పేద గిరిజన కుటుంబాలు బడుగు, బలహీన వర్గాలకు వనమశేషయ్య పద్మావతమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి పేద ప్రజలకు దుప్పట్లు అల్పాహార విందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనమా సత్యనారాయణ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి కార్తీక మాసంలో అదే విధంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని కూడా అన్నదానం చేయడం అనాధాశ్రమంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు భగవంతుడు ఇచ్చిన దాంట్లో ఉడత భక్తి సహాయంగా పేద ప్రజలను అనాథలను ఆదుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోరెడ్ల సత్యనారాయణ డోరెడ్ల సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గునుపూడి భాస్కర్ ఇంటి వద్ద కందుల జన్మదిన వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటి వద్ద మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను భాస్కర్, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి సభ్యురాలు గునుపూడి మాధవి ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు, ఇతర నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు అహర్నిశలు మంచి చేస్తున్న కందుల నారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ ను నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, వరికూటి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు గునుపూడి మధుసూదన్‌రావు, సామి రాజా, అప్పల సత్యం, అప్పల శంకర్, డ్వాక్రా సంఘాల మహిళా నాయకురాలు మెహరున్నీసా బేగం, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా కండక్టర్ పై దాడి చేసిన హరిబాబు పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 17)

మహిళా కండక్టర్ పై దాడి చేసిన హరిబాబు పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు విచక్షణారహితంగా మహిళా కండక్టర్ పై దాడి చేయడం దుర్మార్గమని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షిస్తే మరోసారి ఇలాంటి ఘటనలు జరగవని శ్రీనివాసులు పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేశారు. డ్యూటీలో ఉన్న మహిళా కండక్టర్ పై దాడి చేస్తుంటే దాడిని అడ్డుకోవటానికి ప్రయత్నం చేసిన డ్రైవర్ పైన కూడా దాడి చేయడం దారుణమని అలాంటి వ్యక్తిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని శ్రీనివాసులు తెలిపారు హరిబాబు లాంటి వ్యక్తులను మహిళా కండక్టర్లకు మనోధైర్యాన్ని కల్పించవలసిన బాధ్యత పోలీస్ శాఖ పై ఉందని శ్రీనివాసన్ తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ











**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 17)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం రాత్రి విజయవాడలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య జరిగిన వేడుకల్లో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డికి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డికి స్వయంగా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆదివారం ఉదయం వరికుంట్ల అనిల్ (పండు) ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, అనిల్ సోదరుడు వరికుంట్ల నిరంజన్, పట్టణ యూత్ నాయకులు ముల్లా రబ్బాని, బాజి, మహమ్మద్, ఇతర అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
స్కూటీపై వెళ్తున్న యువకులు వాటర్ ట్యాంకర్ తప్పించబోయి ఢీ కొట్టిన సంఘటనలో స్పాట్లు ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరు యువకులు హాస్పిటల్ లో మృతి చెందారు. మృతి చెందిన యువకులు తొమ్మిదో డివిజన్ కొప్పోలు గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించారు. సంఘటన స్థలాన్ని డీ.ఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పరిశీలించారు. సంఘటనపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంకెపల్లి చౌక దుకాణం పై అధికారులు ఆకస్మిక దాడి 6ఏ కేసు నమోదు

**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, నవంబర్ 17)**
మండలంలోని అంకెపల్లి చౌక దుకాణం 22 పై ఇన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు చేసి సిక్స్ ఏ కేసు నమోదు చేసినట్లు ఇన్ఫోర్స్మెంట్ డీటీ. టి. సురేఖ తెలిపారు.ఆదివారం రేషన్ షాపును తనిఖీ చేయగా ఎలక్ట్రానిక్ మిషన్ కు మాన్యువల్ గా ఉండాల్సిన సరుకు బియ్యం(50)కేజీ లవి 17 బస్తాలు ఉండాల్సి ఉండగా 13 బస్తాలు మాత్రమే ఉన్నాయని 200 కేజీలు బియ్యం తేడా ఉన్నాయని తెలిపారు. మిగిలిన సరుకులు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. సరుకులు ఉండాల్సిన దానివి కంటే తక్కువగా ఉన్నందున 6 ఏ కేసు నమోదు చేసి నిల్వ ఉన్న సరుకులను పంచనామ నిర్వహించి వీఆర్ఏ సీతారామయ్యకు అప్పజెప్పినట్లుతెలిపారు. ఇతనికేలలో ఎం ప్రమోద్ తదితరులున్నారు.

## చంద్రశేఖర అష్టకం పారాయణం సర్వవ్యాధి నివారణం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 17)**
భక్త మార్కండేయ విరచిత శ్రీ చంద్రశేఖర అష్టకం పారాయణం సర్వవ్యాధి నివారణం అని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు బ్రహ్మశ్రీ ఐ. మురళీ కృష్ణ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మనగుడి కార్తికమాసోత్సవాలలో ప్రవచకులు మురళీ కృష్ణ మాట్లాడుతూ మార్కండేయుడు అందించిన ఈ అష్టకం తనకు పరమేశ్వరునిపై గల అనన్య భక్తిని చాటుతుందని, ఎవరికైనా మృత్యుభీతిని తొలగిస్తుందని తెలిపారు. సత్య యుగమైన కృతయుగంలో జరిగిన యదార్థ గాథకు ప్రతిరూపమైన ఈ అష్టకం నేటి తరానికి కూడా అత్యావశ్యకం అని పేర్కొన్నారు.టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ ఆర్. రామకృష్ణ హిందూ ధర్మ పరిరక్షణలో తిరుమల తిరుపతి దేవస్థానముల సేవలను వివరించారు.తదనంతరం దేవాలయకమిటీ అధ్యక్షులు ఏ. తిరుపతి రెడ్డి.భజనమండలి అధ్యక్షులు ఎన్. కోటిరెడ్డి తదితరులు ప్రవచకులు మురళీ కృష్ణ ను స్వామివారి శేషవస్త్రం తో ఘనంగా సత్కరించారు..

# అమ్మకానికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు...!

## సేల్... సేల్... సేల్... ఫీల్డ్ అసిస్టెంట్ సేల్...

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 17)**
కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. తల పగల కొట్టుకోవడానికి ఏ రాయి అయితే నేమి అనే పెద్దల మాటను ఇక్కడ గుర్తు చేసుకోవాల్సిందే. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అంగట్లో సరుకుగా మారిపోయాయి. జాబు కావాలంటే బాబు రావాలి అన్నారు. ఇప్పుడు జాబ్ ఉండాలంటే డబ్బులు ఇవ్వాలి అనే చందాగా ఉంది. పైగా ఈ పోస్టులను దక్కించుకోవడానికి ప్రత్యర్థులు పోటీ పడటం లేదు. సొంత పార్టీకి సంబంధించిన వారే పోటాపోటీగా కుస్తీ పడుతున్నారు. దీంతో ఈ పోస్టులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని మండల పరిధిలోని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో తమ బలాబలాలను చాటుకునేందుకు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకుని వచ్చిన సంగతి తెలిసిందే. కరువు నేపథ్యం వల్ల ప్రతి సంవత్సరం లక్షలకు పైగా కూలీలు వివిధ ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్ళిపోతున్నారని, వారికి స్థానికంగా 100 రోజులు పాటు గ్యారంటీగా ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొని వచ్చారు. ఈ పథకం ఉద్దేశం మంచిదే కానీ రాను రాను ఇందులో రాజకీయ ప్రమేయం అధికం కావడంతో పాటు ఈ పథకంలో ఉన్న లుసుకులను పసిగట్టి లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. ఇది కొందరికి ఆదాయ వనరుగా మారిపోయింది. ఫలితంగా గ్రామాల్లో ఆదిపత్యం వర్గ పోరు చోటుచేసుకుంటున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించి కొందరు కార్యకర్తలు, నాయకులకు ఉపాధి హామీ పథకాన్ని వరంగా మలుచుకుంటున్నారు.

**ఇలా దోపిడీ జరుగుతుంది.....**

గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కీలకము. వారిని ఏపీవో, ఎంపీడీవో ఇతర అధికారులు మానిటర్ చేస్తారు. ప్రతి గ్రామంలో 1000 నుంచి 5000 మంది దాకా ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు ఉంటాయి. ఇందులో కొందరు కూలీలు వివిధ ప్రాంతాలకు వెళ్లిపోయినప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ వారి దగ్గర జాబ్ కార్డులు తీసుకుని వివిధ మట్టి పనులు చేసినట్లు రికార్డులు తయారుచేసి డబ్బులు డ్రా చేస్తారు. ఇలా వంద రోజులు వివిధ ప్రాంతాల్లో మట్టి పనులు చేస్తారు. పనికి రాకపోయినా కూలీలకు ఎంతో కొంత డబ్బు ఇచ్చి మిగిలిన డబ్బును వారి నుంచి తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో వంటి కొందరితో లోపుకారి ఒప్పందంతో డబ్బులు డ్రా చేయడం ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి జరుగుతున్న ప్రక్రియ. చిన్నపాటి గ్రామాలైన సంవత్సరానికి 20 లక్షల నుంచి కోటి రూపాయల దాకా పనులు జరిగే పరిస్థితి ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామాలకు సంబంధించిన నాయకులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తారు. ఇందులో సగానికి సగం మిగులుబాటు ఉంటుంది. అయితే గడిచిన ఐదేళ్ల కాలంలో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు లక్షల రూపాయల సంపాదించి సొంత భూములు, ఇతర ఖరీదైన వాహనాలు, ఇతర ఆస్తులను కూడగట్టడం కళ్లారా చూసిన టిడిపి నేతలు ప్రస్తుతం ఆ పోస్టులను దక్కించుకునే పనిలో నిమగ్నమైనట్లు షణ్ముఖ వెలుగు ప్రతినిధికి వచ్చిన సమాచారం. దీంతో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులే జిల్లాలో అన్ని మండలాల్లోని రెండు వర్గాలుగా విడిపోయి ఏపీవో, ఎంపీడీవోలపై ఒత్తిడి పెట్టినట్లు తెలుస్తోంది. కొందరు నాయకులు తమ వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా చేర్చడం కోసం ప్రస్తుతం పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ల పై బెదిరింపులకు పాల్పడటం పరిపాటి మాదిరిగా తయారైంది. వారిని రాజీనామా చేయాల్సిందిగా బెదిరిస్తూ, మా ప్రభుత్వం వచ్చింది మాకు ఎలా సంపాదించుకోవాలి తెలుసు అంటూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొన్ని మండలాల్లో దాడులు చేయటం గమనర్హం. మరి కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తప్పుడు కేసులు, ఫిర్యాదులు చేసి విధుల నుంచి తొలగిస్తున్నారు.

టిడిపి పార్టీకి సంబంధించిన వారికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అమ్ముకోవడం పరిపాటి అయిపోయింది. ఇది ఇలానే కొనసాగితే ప్రతి ఉద్యోగానికి రేటు కట్టి అమ్మకానికి ఉంచడానికి మన నాయకులు తెగిస్తారు అనడంలో అతిశయోక్తి లేదు. మొత్తానికి ఇప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లను యధావిధిగా కొనసాగించకపోతే టిడిపి నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఆఖరికి ఒక మంచి ఉద్దేశంతో పెట్టిన ఈ ఉపాధి హామీ పథకం కార్యక్రమం రాజకీయ చదరంగంలో కొట్టుమిట్టాడుతోంది. దీనివలన ప్రజల కంటే రాజకీయ నాయకులకే మంచి ఉపాధి దొరికినట్లు అయింది.